RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

ఎప్రియల్ : 19 శనివారం సంపుటి : 29 సంచిక : 90




2లో

## పల్టీ కొట్టి నుజ్జు నుజ్జయిన కారు

# మహిళా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి

- రోడ్డు ప్రమాదాల తగ్గింపుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్






అగ్ని న్యూస్,పెద్దారవీడు (ఏప్రిల్ 18): పోలీస్ స్టేషన్ స్థితిగతులు, సిబ్బంది పని తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించడానికి పెద్దారవీడు పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ శుక్రవారం ఉదయం తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ ఆవరణను, స్టేషన్ లోని వివిధ గదులను పరిశీలించి, పరిసరాలు ఎల్లప్పుడూ ఆహ్లాదంగా ఉండే విదంగా చూడాలని సూచించారు. శాంతి భద్రతల పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఎక్కువగా ఎటువంటి నేరాలు జరుగుతున్నాయి, వాటిని నియంత్రించటానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో ఆరా తీసి, నేరాల కట్టడికి తీసుకోవలసిన చర్యలపై పలు సూచనలు తెలియజేశారు. అక్కడ పనిచేస్తున్న సిబ్బంది అందరితో కలిసి కూర్చుని తేనీరు సేవిస్తూ సిబ్బంది విధినిర్వహణలో ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకొని, ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. విచారణలో

2లో

## ఒంగోలు వృషభరాజుల బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే కందుల



అగ్ని న్యూస్, మార్కాపురం (ఏప్రిల్ 18): శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి తిరుణాల సందర్భంగా బండ లాగుడు పందాలను ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ప్రారంభించారు. పట్టణం లోని ఎస్వికేపి కళాశాల ప్రాంగణం నందు శుక్రవారం కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఎడ్ల పందాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ విభాగం బహుమతి

7లో

### వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా

## ముస్లింల నిరసన ర్యాలీ




అగ్ని న్యూస్,మార్కాపురం (ఏప్రిల్ 18): ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు వక్ఫ్ సవరణ చట్టం 2025 నకు వ్యతిరేకంగా శుక్రవారం నమాజ్ అనంతరం మార్కాపురంలో ముస్లింలు భారీగా

7లో

RK అగ్ని న్యూస్ The Power Of Truth

19 శనివారం , ఏప్రియల్ 2025

## పల్టీ కొట్టి నుజ్జు నుజ్జయిన కారు

**మొదటి పేజి తరువాయి ...**

అగ్ని న్యూస్,తర్లుపాడు (ఏప్రిల్ 18): తర్లుపాడు నుండి మార్కాపురం వెళ్లే దారిలో గల సీతానాగులవరం గ్రామానికి సమీపంలో గల బ్రిడ్జి వద్ద ఏ పి 39 హెచ్ యం 9248 వెహికిల్ పల్టీ కొట్టింది. విషయం తెలుసుకున్న పోలీస్ సిబ్బంది ఏ ఎస్ ఐ నాగలక్ష్మి, హెడ్ కానిస్టేబుల్ చెన్నారెడ్డి, కానిస్టేబుల్ సింగ్, నాయక్ సంఘటన స్థలానికి చేరుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మహిళా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి

**మొదటి పేజి తరువాయి ...**

ఉన్న కేసుల యొక్క పురోగతి, దర్యాప్తు ఏ విధంగా జరుగుతున్నది మొదలగు అంశాలను గూర్చి తెలుసుకున్నారు. దర్యాప్తులో ఉన్న కేసులలో సత్వరమే దర్యాప్తు పూర్తి చేసి బాధితులకు న్యాయం చేయాలన్నారు. మహిళలు, చిన్నారుల ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.స్టేషన్ పరిధిలో గ్రామాలలో పోలీస్ అధికారులు తరచూ పర్యటిస్తూ అక్కడి సమస్యలను పరిష్కరించి శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూడాలని, దొంగతనాలు, గొడవలు నివారణ కొరకు పాత నేరస్తుల, చెడు నడత వారి యొక్క కదలికలపై నిఘా ఉంచాలని, ప్రతిరోజు విజిబుల్, ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహించాలని అన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ఇతర శాఖల సమన్వయంతో ప్రత్యేక రోడ్డు భద్రత చర్యలను తీసుకోవాలని, రహదారులపై గతంలో ఎక్కువగా ప్రమాదాలు సంభవించిన ప్రాంతాలను బ్లాక్ స్పాట్లుగా గుర్తించి, డేంజర్ బోర్డులను ఏర్పాటు చేయాలని, ప్రమాదాలు జరగకుండా వాహనాలకు రేడియం స్టిక్కర్స్ అతికించుకునే విధంగా వాహనదారులకు,ప్రజలకు రోడ్డు ల భద్రత నియమాలపై గ్రామాలలో కూడా అవగాహన కల్పించాలని అధికారులకు పలు సూచనలు చేశారు.నేరాల నియంత్రణ, శాంతిభద్రతల దృష్ట్యా మార్కాపురం చెందిన ఎస్ ఎస్ ఎస్ కాలేజీ వ్యవస్థాపకుడు నాదెండ్ల చంద్రమౌళి అందజేసిన డ్రోన్ కెమెరాను జిల్లా పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు, నేరాల నియంత్రణ కొరకు, శాంతిభద్రతల దృష్ట్యా ఉపయోగించాలని జిల్లా ఎస్పీ సూచించారు.జిల్లా ఎస్పీ వెంట మార్కాపురం డిఎస్పి యు. నాగరాజు, ఎస్సి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, వైపాలెం సిఐ ప్రభాకర్, ఎస్సై అనిల్ కుమార్, సిబ్బంది ఉన్నారు.

## పొన్న వాహన సేవలో పాల్గొన్న కూటమి నాయకులు



అగ్ని న్యూస్,మార్కాపురం (ఏప్రిల్ 18): శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి తిరునాల సందర్భంగా శుక్రవారం ఉదయం చెన్నకేశవ స్వామి పొన్న వాహనంపై మురళీ కృష్ణుని అలంకరణ లో భక్తులకు మాడ వీధుల్లో దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి, బిజెపి మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి పీవీ కృష్ణారావు, చెన్నకేశవ స్వామి ఉత్సవ కమిటీ సభ్యులు, పట్టణ బీజేపీ అధ్యక్షులు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ ను పరామర్శించిన నాయకులు, భగత్ సింగ్ కాలనీ వాసులు



అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్18): ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై కోలుకొని తిరిగి విధుల్లో చేరిన మార్కాపురం తహశీల్దార్ చిరంజీవిని శుక్రవారం ఆయన కార్యాలయంలో పలువురు నాయకులు, భగత్ సింగ్ కాలనీ వాసులు కలిసి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కు జ్ఞాపిక,పండ్లు అందజేశారు. తహసీల్దార్ ను కలిసిన వారిలో తెదేపా పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జి కందుల రామిరెడ్డి, 16 వ వార్డు కౌన్సిలర్ దారివేముల హర్షిత బాబీ భగత్ సింగ్ కాలనీ వాసులు ఉన్నారు.

## అవగాహన,జాగ్రత్తలతోనే అగ్ని ప్రమాదాల నివారణ సాధ్యం




అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్18):అవగాహన, ముందు జాగ్రత్తలతోనే అగ్ని ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందనీ ఫైర్ ఎస్సై రామకృష్ణ తెలిపారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఫైర్ ఎస్సై రామకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం తర్లు పాడు రోడ్డులోని భారత్ గ్యాస్ గోడౌన్ నందు సిబ్బందికి అవగాహన సదస్సు కార్యక్రమం చేయడం జరిగింది. గోడౌన్ నందు సంభవించు అగ్ని ప్రమాదాల గురించి, ముందస్తు జాగ్రత్త చర్యలను అక్కడ ఉన్నటువంటి సిబ్బందికి వివరించడం జరిగింది. ఏదైనా గ్యాస్ లీకేజ్ ఫైర్ సంభవిస్తే దానిని ఏ విధంగా ఆపివేయాలో అక్కడ ఉన్న సిబ్బందికి గ్యాస్ డెలివరీ బాయ్స్ కి డెమో ప్రోగ్రాం ద్వారా చేసి చూపించడం జరిగింది.అదే విధంగా గ్యాస్ గోడౌన్ యాజమాన్యానికి జాగ్రత్త చర్యలను తెలియజేయడం జరిగింది.గోడౌన్ కింద, పై భాగాలలో వెంటిలేషన్ సరిగా ఉండే విధంగా చూసుకోవాలని, గోడౌన్ కు ఎటువంటి ఎలక్ట్రిసిటీ సప్లై లేకుండా ఉండాలని సూచించడం జరిగింది. అక్కడ ఉన్నటువంటి ఫైర్ ఎక్స్టింగ్యాష్ర్స్ పనిచేసే విధంగా, ఫైర్ బకెట్స్ నందు తగినంత ఇసుక, నీరు ఉండే విధంగా ఎప్పుడు చెక్ చేసుకుంటూ ఉండాలని తెలియజేయడం జరిగింది.గోడౌన్ పరిసర ప్రాంతాలలో సిగరెట్,బీడీ వంటి వాటిని తాగకుండానో స్మోకింగ్ బోర్డ్స్ ను ఏర్పాటు చేయాలని,గ్యాస్ డెలివరీ బాయ్స్ కు గ్యాస్ సిలిండరు డెలివరీ చేసేటప్పుడు సిలిండర్ను ఒకసారి చెక్ చేసుకుని డిస్ట్రిబ్యూషన్ చేయాలని సూచించడం జరిగింది. అదేవిధంగా వాసన్ గాని ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే వాటిని పరిష్కరించాలని తెలియజేయడం జరిగింది.సిబ్బందికి కరపత్రాలను పంచి అందులోని జాగ్రత్తల గురించి మరోకసారి వారికి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ సిబ్బంది, గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

## మినరల్ వాటర్ చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే కందుల



అగ్ని న్యూస్,మార్కాపురం (ఏప్రిల్ 18): టీడీపీ మార్కాపురం పట్టణ అధ్యక్షులు డాక్టర్ మౌలాలి ఆధ్వర్యంలో ఉచిత మినరల్ వాటర్ చలివేంద్రాన్ని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ లు హాజరై శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ పనులపై పట్టణానికి వచ్చే ప్రయాణికులు, ప్రజలకు ఈ మినరల్ వాటర్ చలివేంద్రం ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ లు గుంటక సుబ్బారెడ్డి, కాకర్ల శ్రీనివాసులు యాదవ్ ,పటాన్ ఇబ్రహీం ,జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసులు, జనసేన నాయకులు విజయరావు నరసింహారావు, పిన్నెబోయిన శ్రీనివాసులు, ఉమ్మడి రవీంద్ర, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామిని దర్శించుకున్న ఎస్పీ ఏ ఆర్ దామోదర్



అగ్ని న్యూస్,మార్కాపురం (ఏప్రిల్ 18): పట్టణంలోని శ్రీ రాజ్యలక్ష్మీ సమేత చెన్నకేశవ స్వామి వారిని శుక్రవారం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సాంప్రదాయ దుస్తులు ధరించి స్వామి, అమ్మవార్లను దర్శించుకునేందుకు వచ్చిన ఎస్పీ కి ఆలయ ఈఓ గొలమారు శ్రీనివాస రెడ్డి స్వాగతం పలికారు.ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఆలయ ప్రాశస్త్యం గురించి ఎస్పీకి వివరించారు. ఎస్పీ వెంట డిఎస్పీ యు నాగరాజు, ఎస్ బి ఇన్ స్పెక్టర్ రాఘవేంద్ర, సి ఐ పి.సుబ్బారావు, ఎస్సై సైదుబాబు, ఆలయ సిబ్బంది ఉన్నారు.

# ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్18): పట్టణంలోని ఏ బి యం కాంపౌండ్ లో గల తెలుగు బాప్టిస్ట్ టౌన్ చర్చిలో గుడ్ ఫ్రైడే వేడుకలను శుక్రవారం నిర్వహించారు. సంఘ కాపరి రెవరెండ్ పులుకూరి అమృతేజ్ వాక్య సందేశం అందించారు. సర్వమానవాలి పాపాల నిమిత్తం ప్రభువైన ఏసుక్రీస్తు సిలువల తన ప్రాణం అర్పించారని ఆయన అన్నారు. సిలువపై పలికిన ఏడు మాటలను సంఘస్తులు ధ్యానించారు. చర్చి క్వయర్ సభ్యులు ప్రత్యేక పాటలను ఆలపించారు. గుడ్ ఫ్రైడే కార్యక్రమంలో చర్చి అధ్యక్షులు దేవరకొండ సామ్యూల్, ఉపాధ్యక్షులు గురం అర్థర్, సెక్రెటరీ పులుకూరి జయరావు, కోశాధికారి సి.రామస్వామి, కార్యనిర్వాహక సభ్యులు పోలయ్య, బాబి, సతీష్, ప్రదీప్, సుజాత, విజయ కువారి, సండే స్కూల్ సూపరింటెండెంట్ గంగాభవాని, వి బి ఎస్ డైరెక్టర్ సుస్మిత, యూత్ డైరెక్టర్ సౌమ్య, కో యర్ డైరెక్టర్ వరప్రసాద్, సంఘ సభ్యులు వి కిరణ్, గండి జయపాల్, సిహెచ్ నెహన్య, టీఎస్ జైపాల్, శ్యాంప్రకాష్, జాన్వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆ ప్రాంతంలో నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవు




అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(ఏప్రిల్18): మండలంలోని మిల్లంపల్లి పంచాయతీలో గల ఆక్రమిత స్థలంలో ఎవరైనా అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని తహసిల్దార్ శైలేంద్ర కుమార్ హెచ్చరించారు. మిల్లంపల్లి పంచాయతీలో గల పలు ప్రాంతాలలో రెవిన్యూ అధికారుల అనుమతి లేకుండా అక్రమ లే అవుట్లను ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు. రెవెన్యూ అధికారుల అనుమతి, ఎన్ఓసి లేకుండా ఏ ఒక్కరు కొనుగోలు చేయవద్దని ఆయన సూచించారు. ముఖ్యంగా మిల్లంపల్లి పంచాయతీలో అక్రమ లేఅవుట్లు అధికంగా ఉన్నాయని పలు ఆశ్రమాలు కొనుగోలు జరిగిన విషయం తమకు తెలిసిందన్నారు. 129/2 సర్వే నెంబర్లు ఆక్రమ లేఅవుట్లు ఏర్పాటు చేసి ఉన్నారని ఎవరు కూడా కొనుగోలు చేయవద్దని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా అక్కడ బోర్డులను ఏర్పాటు చేశారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

## తహశీల్దారును కలిసిన ఏపీఎన్జీవో ప్రతినిధులు



అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్18): ఇటీవల మార్కాపురం తహసిల్దార్,ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ కొండారెడ్డి చిరంజీవి కుటుంబంతో ఒంగోలు వెళుతున్న సందర్భంలో కాటూరి వారి పాలెం అగ్రహారం దగ్గరలో యాక్సిడెంట్ జరిగిన విషయం అందరికీ విదితమే. వారు మార్కాపురం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి, గ్రామ దేవత పోలేరమ్మ తల్లి దయవలన క్షేమంగా వారు వారి కుటుంబం చిన్న గాయం కూడా లేకుండా యాక్సిడెంట్ నుండి కోలుకుని తిరిగి విధులలో చేరిన శుభశుక్రవారం సందర్భంగా వారిని వారి కార్యాలయంలో ఏపీఎన్జీ జీవో అసోసియేషన్ సభ్యులు కలసి ఆ భగవంతుని ఆశీస్సులు వారికి సదా ఉండాలని కోరుతూ వారిని పరామర్శించారు. పరావర్శించిన వారిలో అధ్యక్షులు డాక్టర్ బి.వి.శ్రీనివాస్ శాస్త్రి, కార్యదర్శి వడ్లమాను శ్రీనివాస్, కోశాధికారి రవికిరణ్,మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు విజయ కుమారిలు ఉన్నారు.

## గోవుల అక్రమ రవాణా అరికట్టాలి



– బిజెపి పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి

అగ్నిన్యూస్,గిద్దలూరు(ఏప్రిల్18): రాష్ట్రంలో గోవుల అక్రమ రవాణా అరికట్టాలని గిద్దలూరు పట్టణ బిజెపి అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ శంకర్ ప్రభుత్వాన్ని కోరారు. ప్రతిరోజూ రాష్ట్రంలో అనేకచోట్ల గోవులు అక్రమ రవాణా చేస్తూ పట్టుబడు తున్నాయన్నారు. బలమైన కేసులు బనాయించి కఠిన చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మిన్నకుండి వదిలివేయడం వెనక భారీస్థాయిలో అవినీతి జరుగుతోందని ఉదయ శంకర్ అన్నారు. గోవుల అక్రమ రవాణా వెనక మాఫియా హస్తం ఉందన్నారు. గోవుల అక్రమ రవాణా, వధించడం హిందూత్వం పై దాడిగా భావిస్తున్నామన్నారు. గోవుల అక్రమ రవాణా, అక్రమ వధ నిరోధానికి కఠినమైన చట్టాలు చేయాలన్నారు. గోవుల అక్రమ రవాణాపై బిజెపి రాష్ట్ర నాయకత్వం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని, గోవులను కాపాడాలని కోరారు.

## ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల పైన ప్రత్యేక శ్రద్ధ చూపించాలి



అగ్నిన్యూస్,పుల్లలచెరువు(ఏప్రిల్18):మండల విద్యాశాఖ అధికారి యం.జే ఇందిరా ప్రసాద్ స్థానిక భవిత కేంద్రం నందు శుక్రవారం నిర్వహించిన ఫిజియోథెరపీ కార్యక్రమంను తనిఖీ చేశారు.పుల్లల చెరువు మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన పది మంది ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ఫిజియోథెరపీ వైద్యులు డాక్టర్ అంకారావు వైద్య పరీక్షలు నిర్వహించారు.మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ క్రమం తప్పకుండా విద్యార్థులు ఇంటి వద్ద చేయవలసిన పద్ధతులను వారి తల్లిదండ్రులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పుల్లలచెరువు మండల విద్యాశాఖ అధికారి యం.జే. ఇందిర ప్రసాద్, ఐ ఈ ఆర్ పి తేజ రూపిని, ఫిజియోథెరపీ డాక్టర్ అంకారావు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆరు పళ్ళ విభాగం విజేతలు వీరే



అగ్ని న్యూస్, మార్కాపురం (ఏప్రిల్ 18): శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాలు సందర్భంగా శుక్రవారం ఎడ్ల పందేలు జరిగాయి. ఈ పోటీల్లో బాపట్ల జిల్లా చుండూరు వేటపాలెం కు చెందిన ఏ కేబుల్ శిరీష చౌదరి శివకృష్ణ చౌదరి లకు చెందిన ఎడ్ల జత, ఆళ్లగడ్డ తోట కందుకూరుకు చెందిన గోన నరసింహారెడ్డి ఎడ్ల జత. 4760.10 అడుగుల దూరం లాగి మొదటి బహుమతి 60 వేల రూపాయలు నగదు గెలుచుకున్నాయి. నంద్యాల జిల్లా పెద కొట్టాలకు చెందిన బోరెడ్డి నారాయణరెడ్డి కి చెందిన ఎడ్ల జత 4750 అడుగుల దూరం లాగి ద్వితీయ బహుమతి 35 వేల రూపాయలు గెలుచుకున్నాయి. బేస్తవారిపేట మండలం కాజీపురం గ్రామానికి చెందిన ఎంపీపీ వేగినాటి ఓసూరా రెడ్డికి చెందిన ఎడ్ల జత 4750 అడుగుల దూరం లాగి 35 వేల రూపాయలు నగదు గెలుచుకున్నాయి. వైయస్సార్ కడప జిల్లా ప్రొద్దుటూరు అయోధ్య నగర్ కు చెందిన డిపిఆర్ మెమోరియల్ డి సి ఎస్ ఆర్ బుల్స్ డి వెంకట సాయి భరత్ రెడ్డి కి చెందిన ఎడ్ల జత 4721.4 అడుగుల దూరం లాగి 20 వేల రూపాయలు నగదు గెలుచుకున్నాయి.రాచర్ల మండలం ఆకవీడు గ్రామానికి చెందిన సుర పూజిత రెడ్డికి చెందిన ఎడ్ల జత 4367.2 అడుగుల దూరం లాగి పదివేల రూపాయల నగదు గెలుచుకున్నాయి.దువ్వూరు దాసరి పల్లి దేవరాజు నాయుడుకు చెందిన ఎడ్ల జత,ఆళ్లగడ్డ తోట కందుకూరుకు చెందిన గోన శరణ్యరెడ్డి ఎడ్ల జత 4250 అడుగుల దూరంలాగి 8 వేల రూపాయలు గెలుచుకున్నాయి.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## అమృత సరోవర్ పనులను తనిఖీ చేసిన ఎంపిడిఓ మస్తాన్ వలి




అగ్ని న్యూస్, కొమరోలు (ఏప్రిల్ 18): మండలం లోని దద్దవాడ సమీపంలో జాతీయ ఉపాధి హామీ పథకం లో భాగంగా అమృత్ సరోవర్ పనులు సాగుతున్నాయి. శుక్రవారం పనులను స్థానిక ఎంపిడిఓ సయ్యద్ మస్తాన్ వలి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజుకు 300 రూపాయల కూలి పడే విధంగా పనులు చేయాలని ఆయన కూలీలకు సూచించారు. ఆయన వెంట ఉపాధి హామి పథకం ఏ పి ఓ ఆర్.మహాలక్ష్మి ,టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని
### దొంగలించిన గుర్తు తెలియని వ్యక్తి




అగ్నిన్యూస్,గిద్దలూరు(ఏప్రిల్18): మధ్యాహ్నం 1.45 గంటలకు అగ్రికల్చర్ ఆఫీస్ ఎదురుగా ఆఫీస్ ముందు పెట్టిన హీరో హెూండా ప్యాషన్ ప్లస్(ఏ పి27కే9706కే) ద్విచక్ర వాహనాన్ని ఎవరో దొంగలించినారు.ద్విచక్ర వాహనదారుడు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎవరికైనా కనిపిస్తే పోలీసులకు గాని లేదా బండి యజమాని కి తెలుపాలని కోరుతున్నారు.సెల్. 7075520555



RK అగ్ని న్యూస్ The Power Of Truth



## అటవీప్రాంతం లో ఏపిఎస్పీ కానిస్టేబుల్ మృతదేహం



అగ్ని న్యూస్, గిద్దలూరు (ఏప్రిల్ 18): గిద్దలూరు నల్లమల అటవీ ప్రాంతంలో శుక్రవారం మంగళగిరి ఎపిఎస్పీ కానిస్టేబుల్ మృతదేహం కనిపించింది. ఇతనిని నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ కి చెందిన షరీఫ్ గా గుర్తించారు. షరీఫ్ ను ఎవరైనా హత్య చేసి గోన సంచిలో భద్రపరిచి అక్కడ పడేశారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కేసు నమోదు చేసి పూర్తిస్థాయిలో సిరివెళ్ల పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

## ఎరిక్షన్ బాబు దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది





అగ్ని న్యూస్,మార్కాపురం(ఏప్రిల్ 18)బీ మండల ప్రజా పరిషత్ కార్యాలయపు పరిపాలనాధికారి మరియు డివిజనల్ పంచాయతీ అధికారి  వై భాగ్యవతి ని,ఆమె భర్త యర్రగొండపాలెం టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ను ఎంపీడీవో కార్యాలయసిబ్బంది శుక్రవారం మర్యాద పూర్వకంగా వారి నివాసంలో కలిశారు.పంచాయతీ కార్యదర్శుల, పి ఆర్ మినిస్ట్రీయల్ సంఘం నాయకులు శ్రీనివాస్, ఈ సందర్భంగా దంపతుల కు చిరు సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.









## ఒంగోలు వృషభరాజుల బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే కందుల

**మొదటి పేజి తరువాయి ...**

లక్ష ఇరవై వేల రూపాయలు, న్యూ కేటగిరి విభాగం 80 వేల రూపాయలు, ఆరు పండ్ల సైజు విభాగం 60 వేల రూపాయలు బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు. బహుమతులకు సహకరించిన టిడిపి నాయకులందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి సంవత్సరం లక్ష్మీ చెన్నకేశవ స్వామి తిరుణాల సందర్భంగా ఎడ్ల పందేలను ఏర్పాటు చేస్తున్నామని గెలుపొందిన వారికి  బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. మూడు రోజులపాటు ఈ కార్యక్రమం జరగనున్నది. ఈ కార్యక్రమంలో టిడిపి పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి ,తాళ్లపల్లి సత్యనారాయణ, వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి, ఏఎంసీ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, జనసేన పార్టీ నాయకులు ఇమ్మడి కాశీనాథ్, ఏఎంసీ మాజీ చైర్మన్ డివి కృష్ణారెడ్డి, కాకర్ల శ్రీనివాసులు, మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి రామానుజుల రెడ్డి, పట్టణ అధ్యక్షులు మౌలాలి, కొప్పుల శ్రీనివాసులు, దూదేకుల మస్తానయ్య, బీజేపీ నాయకులు పివి కృష్ణారావు, మట్టం వెంకటేశ్వర్లు, పటాన్ కాసిం లు పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా  ముస్లింల నిరసన ర్యాలీ

**మొదటి పేజి తరువాయి ...**

ర్యాలీ నిర్వహించారు. ఈ చట్టం వలన ముస్లిం మైనారిటీలు ఎంతగానో నష్టపోతారని, వారి పూర్వీకులు, నవాబుల కాలం నుంచి వారికి సంక్రమించిన ఆస్తులపై కేంద్రం కన్నేసిందని, దానికి మద్దత్తుగా మన కూటమి ప్రభుత్వం ఆమోదం తెలపడం మైనారిటీలపై ఈ ప్రభుత్వానికి ఎంత కపట ప్రేమ ఉందో అందరికీ తెలియజేస్తుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ చట్టం రాజ్యాంగ విరుద్ధం అని, ఇది ముస్లింల హక్కులను హరించడమని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ ర్యాలీ మార్కాపురంలోని కంభం సెంటర్లోని షాదీ ఖానా నుంచి ప్రారంభమై దోర్నాల సెంటర్ మీదుగా ఈ చట్టానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తిరిగి సబ్ కలెక్టర్  కార్యాలయం వద్దకు చేరుకొని వారి నిరసన తెలియజేసారు. వక్ఫ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ జరిగిన ఈ ర్యాలీలో సుమారు నాలుగు వేల మంది ముస్లిం సోదరులతో పాటు, జేఏసి కన్వీనర్ అబ్దుల్ రహమాన్, రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, వైసీపి నాయకులు మీర్జా షంషీర్ అలీ బేగ్, వైసీపి నాయకులు కరీం బాషా, డాక్టర్ మాగ్బుల్ బాషా, మునిసిపల్ వైస్ చైర్మన్ ఇస్మాయిల్, వార్డెన్ నజీర్ అహ్మద్, వైసీపి కౌన్సిలర్ సలీం, లౌకిక, ప్రజాస్వామ్య వాదులు, కమ్యూనిస్టులు, యస్.సి., యస్.టి. సంఘాల వారు పాల్గొన్నారు.









Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)